అక్షర టైమ్
www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా చదరంగం జట్టు

**- 15 సంవత్సరాల లోపు జిల్లాస్థాయి ఓపెన్ బాల,బాలికల చెస్ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేసిన డాక్టర్ రవి కృష్ణ**



**నంద్యాల,మార్చ్30.అక్షర టైమ్స్:-** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల జింకా ఆడిటోరియం లో నిర్వహించిన 15 సంవత్సరాల లోపు బాల,బాలికల నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా జట్టు తరుపున పాల్గొనడానికి ఎంపికయ్యారు.బాలుర విభాగంలో మొదటి స్థానం శివ కార్తికేయ,రెండవ స్థానం హర్షిత్,మూడో స్థానం రషీద్ మహమ్మద్,నాలుగవ స్థానం భువన కార్తికేయ సాధించి బహుమతులు అందుకున్నారు.బాలికల విభాగంలో మొదటి స్థానం వెంకట దీక్ష శ్రీ, రెండవ స్థానం పద్మ నాగ నిఖిల,తృతీయ స్థానం ఆశ్రిత భారతి,నాలుగవ స్థానం తపస్య సాధించి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,ప్రధాన కార్యదర్శి జి.రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ జూన్ నెలలో గుడివాడలో జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో ఎంపికైన జట్లు నంద్యాల జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. గెలిచినవారు భవిష్యత్తు టోర్నమెంట్ లలో మళ్లీ గెలవడానికి, విజయం సాధించని వారు తదుపరి పోటీలలో విజయం సాధించడానికి క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన అవసరమని అన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు కాకుండా వివిధ విభాగాలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు. ఈ బహుమతి ప్రధానోత్సవం లో డాక్టర్ రవి కృష్ణ తో పాటు జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి,ప్రకాశం డిస్ట్రిక్ట్ చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండారెడ్డి,ఎన్ ఆర్ జి అకాడమీ వైస్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ఆర్బిటర్ సుజాత, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మిత్రుల ఆత్మీయ సన్మానం



**బ్రహ్మంగారిమఠం,మార్చి30.అక్షర టైమ్స్:-** బ్రహ్మంగారి మఠం మండలంలోని పట్రా నాయుళ్ళ కళ్యాణ మండపంలో మిత్రులందరూ కలిసి మైదుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన తిప్పన పట్టాభి రాముడు మరియు బ్రహ్మంగారి మఠం మండలం బిజెపి ఒబిసి మోర్చా అధ్యక్షులు గా ఎన్నికైన సారె రామానాయుడు ను తమ మిత్రులు తుపాకుల శ్రీనివాసులు, మలికే శ్రీనివాసులు, శీలం నరసింహ గౌడ్, దేవరపల్లి వెంకట రమణ,బింగి సురేంద్ర,బింగి సురేష్, లక్కినేని బాబు, వసంత నాయుడు కలిసి శాలువా,పూలదండలతో ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భముగా వారికి సన్మాన గ్రహీతలు ధన్యవాదాలు తెలిపారు

# దగ్గుపాటి లక్ష్మయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కే.విజయమ్మ



**బద్వేల్,మార్చ్30.అక్షర టైమ్స్:-** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మహమ్మద్ కాలనీలో నివాసముంటున్న, పోరుమామిళ్ల మండలం మంగనపల్లెకు చెందిన దగ్గుపాటి లక్ష్మయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు కే.విజయమ్మ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న విజయమ్మ, వారికి మనోధైర్యాన్ని కల్పించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బద్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి (టీవీఎస్ రవి) , రామిరెడ్డి మరియు దమ్మనపల్లెకు చెందిన కొంకుల రమేష్ పాల్గొన్నారు.

# వైఎస్సీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన చాపాటి లక్ష్మినారాయణ రెడ్డి



**పోరుమామిళ్ల,మార్చి30.అక్షర టైమ్స్:-** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శిగా చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి నియమితులైన సందర్భంగా, కడప జిల్లా వైఎస్సీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, లక్ష్మి నారాయణ రెడ్డి కృషికి తగిన ఫలితం దక్కిందని అభినందించారు. ఇదే విధంగా పార్టీ ప్రయోజనాల కోసం డిసి గోవింద రెడ్డి ఆశీస్సులతో కష్టపడి పనిచేసి, పార్టీకి మరింత సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్ర ఓబుల్ రెడ్డి , చాపాటి సాయి నారాయణ రెడ్డి , చాపాటి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# నూతన విద్యా సంవత్సర ప్రారంభం నాటికి పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించండి

**యస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి సుబ్రహ్మణ్య డిమాండ్**



**కాశినాయన,మార్చి30.అక్షర టైమ్స్:-** మనబడి -మన భవిష్యత్తు క్రింద మౌలిక వసతులు రూపకల్పనకు ఏర్పాటు చేసిన పాఠశాలల్లో సరైనటువంటి మౌలిక వసతులు లేక విద్యార్థులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .మరి ముఖ్యంగా మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో పెయింటింగ్ ,టేబుల్స్, నల్లబల్లల సమస్య జటిలముగా ఉండటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కావున వెంటనే ప్రభుత్వం మనబడి -మన భవిష్యత్తు క్రింద మౌలిక వసతులు లేని పాఠశాలలకు వసతుల రూపకల్పనకు వెంటనే చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆ పాఠశాలల అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను డ్రా చేసుకునే సౌలభ్యం కల్పించి వచ్చే విద్యా సంవత్సరం ఆరంభం కల్లా ఆ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కలిగించి నూతన విద్యార్థులను చేర్చుకునేలా ఉపాధ్యాయులకు సహకరించాలని ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి యు. సుబ్రహ్మణ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అదేవిధంగా మండల వనరుల కేంద్రంలో నిత్యం అందుబాటులో ఉంటూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సమస్యల పరిష్కారంలో చేదోడువాదాడుగా ఉన్న సి ఆర్ ఎం టి లకు వెంటనే ఎం టి ఎస్ అమలు పరచాలని డిమాండ్ చేశారు.

# సమాజానికి ఆదర్శం. రామావతారం రచయిత బొల్లు రామమహన్




**పోరుమామిళ్ల,మార్చి30.అక్షర టైమ్స్:-** సమాజానికి ఆదర్శం శ్రీ రామావతారమని భువన విజయ సాహితీ వేదిక అధ్యక్షులు, రచయిత బొల్లు రామ్మోహన్ అన్నారు. ఒంటిమిట్టలోని టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం రామ నామాలు, ధార్మిక ప్రాముఖ్యతనువివరిస్తూ ఉపన్యసించారు. రచయిత బొల్లు రామమహన్ మాట్లాడుతూ యుగాలుగా హిందూ ధర్మాన్ని ఆచరిస్తున్న ప్రతి ఒక్కరికి శ్రీరాముడు యుగపురుషుడని తెలిపారు. ఆయన గుణగణాలు , రూపం, నడవడిక, ఆచరించిన ధర్మం ప్రతి మనిషికి ఆదర్శప్రాయమని చెప్పారు. జీవితంలోకి ప్రవేశించిన ప్రతి ఒక్కరూ శ్రీరాముడి లాగా ఉండాలని కోరుకుంటారు కానీ తనకు తానుగా శ్రీరాముడుగా ఉండటానికి ఆచరణ గాని అందుకు తగిన ప్రయత్నం గానీ చేయరని వివరించారు. రామో విగ్రహవాన్ ధర్మః, - ధర్మో రక్షతి రక్షితః. శ్రీరాముడే ధర్మానికి నిలువెత్తు నిదర్శనం, శ్రీరాముడు ధర్మాన్ని వీడలేదు, ధర్మాన్ని ఆచరిస్తూ, రక్షిస్తూ వచ్చాడని తెలిపారు. దీంతో ఆయన ఈనాటికి హిందూ సమాజానికి మరువలేని భగవంతుడయ్యాడని వెల్లడించారు.

# అన్నం పరంబ్రహ్మ స్వరూపం అని అన్నదాతలకు సన్మానించిన

**- ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్ నారాయణరెడ్డి**



**కాశినాయన,మార్చి30.అక్షర టైమ్స్:-** కాశినాయన మండలం మిద్దెల గ్రామానికి చెందిన బుసిరెడ్డి శివ నారాయణ రెడ్డి నిర్వహిస్తున్న కాశినాయన ఆశ్రయము లో మార్కాపురం అంబవరం గ్రామానికి చెందిన విశ్రాంత జిల్లా సర్వేయర్ రెడ్డి మల్లారెడ్డి వారి ధర్మపత్ని రెడ్డి శారదమ్మలు పూర్వికుల జ్ఞాపకార్థం గిద్దలూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు పేదలకు నిరుపేదలకు ఆసరాలేని అవ్వ తాతలకు కాశినాయన భక్తులకు ప్రతి సోమవారం భోజనం ఏర్పాటు చేస్తారు అనంతరం విశ్రాంత సర్వేయర్ రెడ్డి మల్లారెడ్డి ధర్మపత్ని రెడ్డి శారదమ్మ కాశి నాయన విగ్రహానికి అభిషేకం చేసి నూతన వస్త్రాలు పూలమాలతో అలంకరించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం వారు దగ్గర ఉండి పాల్గొన్న భక్తులకు భోజనం వడ్డించారు వారికి శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన అన్న వితరణ సేవాశ్రమం తరపున కాశినాయన పటము పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు. ప్రతి సోమవారం భోజనం ఏర్పాటు చేయుట కొరకు దాతలు సహకరించాలని హృదయపూర్వకంగా కోరారు కాశినాయన గిద్దలూరు ప్రాంతంలో ఎక్కువగా నడియాడుతున్న సమయంలో ప్రతి పాడుబడినటువంటి గుడి బాగు చేయించి అక్కడ అన్నవితరణ చేపించేవారని తెలిపారు అదే క్రమంలో గిద్దలూరు లోని కాశినాయన గుడి ఆవరణమునందు భోజనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిత్యం దాతలదే పుణ్యమని తెలిపారు. ఈరోజు భోజనం ఏర్పాటు చేశారు రెడ్డి మల్లారెడ్డి దర్మపత్ని శారద కి హృదయపూర్వక ధన్యవాదాలు శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన అన్న వితరణ సేవాశ్రమం తరపున తెలియజేసుకుంటున్నామని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖ సూపర్నెంట్ పాలుగుల్ల కాశిరెడ్డి విశ్రాంత లెక్చరర్ వడ్డీ వీరారెడ్డి విశ్రాంత, కాశినాయన ప్రథమ శిష్యురాలు ముక్కంటి నరసమ్మ టీ కొట్టు నారాయణమ్మ గంగంపల్లి ఆదినారాయణ రెడ్డి శివరంగారెడ్డి శ్రీరాములు విశ్రాంత జిల్లా సర్వేయర్ రెడ్డి మల్లారెడ్డి,విశ్రాంత ఆర్మీ లింగారెడ్డి హోమియోపతి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సార్ కాశినాయన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతపల్లే విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ.గోవిందరెడ్డి





**బీ.కోడూరు,మార్చి30.అక్షరటైమ్స్:-** బద్వేలు నియోజకవర్గం, బి.కోడూరు మండలం, గుంతపల్లె గ్రామంలో గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు శ్రీ నాభి శిలా గ్రామ దేవత పెద్దమ్మ తల్లి, పోతురాజు, శ్రీ పోలేరమ్మ తల్లి వారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత ఘనంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీ.సీ గోవిందరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి కి వేద పండితులు మంగళవాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన హోమాలు, యజ్ఞాలు, వేదమంత్రాల మధ్య కార్యక్రమం భక్తి పరవశంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ స్వయంగా పూజల్లో పాల్గొని గ్రామ దేవతల కటాక్షం ప్రజలందరికీ ఉండాలని ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన శ్రీరాములవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆయన, తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తులతో కలిసి ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు. గ్రామ ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి సమస్యలను తెలుసుకుని, గ్రామ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.లి ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ మరియు పోరుమామిళ్ల మండల అబ్జర్వర్ ఓబుల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, బి.కోడూరు సర్పంచ్ మునిరెడ్డి, పార్టీ జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి తులసి సురేష్, నాగేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శంకర్ రెడ్డి, నారాయణరెడ్డి, శేఖర్ రెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, నరసింహారెడ్డి తదితర నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ సమస్యలపై మహా ధర్నా







**- భూ సమస్యలపై దృఢమైన విశ్వాసంతో ప్రజలు పోరాడాలి.**

**- గ్రామీణ పేదల అసైన్డ్ భూముల రక్షణ ప్రభుత్వ తక్షణ కర్తవ్యం.**

**- గ్రామీణ ధనిక పెత్తందారి ల్యాండ్ మాఫియా అరాచకత్వాలు అరికట్టాలి.**

**- ఉపాధి హామీని కొత్త పథకం జి రామ్ జి స్వాహా చేస్తోంది.**

**- పేదరిక నిర్మూలనకై తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారు.**

**- గ్రామీణ పేదల జీవనోపాధికి ముప్పు కలిగిస్తున్న పెత్తందార్లు**

**- పాలకులు ప్రజల విశ్వాసాలను క్రమక్రమంగా కోల్పోతున్నారు**

**- పేదవర్గాల అభివృద్ధిపట్ల పాలకుల్లో నిష్పాక్షపాతం కనుమరుగవుతోంది.**

**- భూ సబ్జాలపై రెవెన్యూ టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయాలి.**

**- గ్రామీణ ప్రజా ఉద్యమాల ద్వారానే ప్రజలు వాస్తవాలు తెలుసుకుంటారు**

**- పలుగురాళ్లపల్లె సోలార్ ప్రాజెక్టు బాధితులతో గ్రామసభ నిర్వహించాలి**

**- సర్వే .నెంబర్ 1428, 1436, 37 లలో అక్రమ ఆన్ లైన్ తొలగించి,ఎక్కించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- భూమి లేని ప్రతి నిరుపేదకు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి పంపిణీ చేయాలి**

**- పేదలకు మూడు సెంట్ల ఇంటి స్థలం, 5 లక్షల రూపాయల పక్క బిల్డింగులు మంజూరు చేయాలి**

**- బి.మఠం మండలంలో పేదల ప్రదర్శన - మహాధర్నా**

**- సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్**

**బ్రహ్మంగారిమఠం,మార్చ్30.అక్షర టైమ్స్:-** పేదలకు మూడు సెంట్ల ఇంటి స్థలం, 5 లక్షల రూపాయల పక్క బిల్డింగులు మంజూరు చేయాలి అని బ్రహ్మంగారిమఠం మండల కేంద్రం స్థానిక నాలుగు రోడ్ల కోడలి నుండి ప్రదర్శనగా వెళ్లి రెవెన్యూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యు.) సంయుక్తంగా భూ సమస్యలపై "మహా ధర్నా" నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... భూ సమస్యలపై దృఢమైన విశ్వాసంతో ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామీణ పేదల భూముల రక్షణ ప్రభుత్వ తక్షణ కర్తవంగా నేడు ముందుకు వచ్చిందన్నారు. గ్రామీణ ధనిక పెత్తందారులు ల్యాండ్ మాఫియాలుగా మారి పేదల భూములు కబ్జాలు చేస్తూ శాంతిభద్రల సమస్యలు సృష్టిస్తున్నారని అటువంటి అరాచకాలకు పాల్పడుతున్న వారి ఆగడాలపై అధికారులు అడ్డుకట్ట వెయ్యాలన్నారు. గ్రామీణ పేదల జీవనోపాధికి ముప్పు కలిగిస్తున్న పెత్తందారులపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కబ్జాదారులపై రెవెన్యూ టాస్క్ ఫోర్స్ ఏర్పాట్లు చేయాలని కోరారు. భూకబ్జాదారుల పై చర్యలు తీసుకొని బాధితులకు అండగా అధికారులు నిలవాలని కోరారు. పేదోళ్ల భూముల జోలికి వచ్చే భూకబ్జాదారులపై నాన్ బెయిలబుల్ కేసులు, పీ.డీ.యాక్ట్ లు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి గ్రామీణ వ్యవసాయ కార్మిక కుటుంబాల్లోని నిరుపేదలందరికి ప్రభుత్వ భూమి 2 ఎకరాలు పంపిణీ చేయాలని, ఉమ్మడి కుటుంబాల్లో ఉన్న పేదలకు విడివిడిగా 5 లక్షల రూపాయలతో పక్కా బిల్డింగులు, 3 సెంట్ల ఇంటి స్థలంలో మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యు.) జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ మాట్లాడుతూ... బ్రహ్మంగారిమఠం మండలంలోని ప్రభుత్వ భూమిని ప్రతి కుటుంబానికి పంపిణీ చేయాలని, 2006, 2007 అసైన్మెంట్ లబ్ధిదారులకు భూమి సర్వే చేసి భూమి హద్దులు చూపించాలని డిమాండ్ చేశారు. పేదల అసైన్మెంట్ భూములు ఆక్రమించిన భూ కబ్జాకోరులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కోర్టులో వ్యాజ్యం నడుస్తున్న భూములు, స్థలాలపై అక్రమంగా ఆన్లైన్ చేసే అధికారులపై చర్యలు చేపట్టాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు హరి, గోవిందు, ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్ సుబ్బమ్మ సహాయ కార్యదర్శులు నాగరాజు నరసింహ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షు లు రాహుల్, అజయ్ తదితరులు మాట్లాడారు. బ్రహ్మంగారిమఠం మండలంలోని సుమారు 20 గ్రాముల ప్రజలు మహాధర్నాలో పాల్గొన్నారు.

